## వేంకటేశ్వర ధార్మిక ఇన్ఫర్మేషన్ డేటా (V-DID)
## తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయశాఖ సౌజన్యంతో)

# ధార్మిక సభ్యుల నమోదు పత్రం

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవలో మరియు హిందూ ధర్మవ్యాప్తిలో స్వచ్ఛందంగా ప్రజలను, భక్తులను, సంఘాలను భాగస్వాములను చేయటానికి ఉత్సాహవంతులైన అభ్యర్థులనుండి, సంస్థలనుండి వివరాలను కోరుతున్నది. మీరు వ్యక్తిగతంగా కాని, కుటుంబపరంగా కాని సంస్థాపరంగా కాని భాగస్వాములు కాదలచినచే ఈ క్రింది వివరాలను పూరించి మీ సమీప స్థానిక దేవాదాయ శాఖ దేవాలయంలో కాని, స్థానిక టిటిడి కల్యాణమండపంలో గాని లేదా అక్కడ ఏర్పాటుచేసిన **"ధార్మిక బాక్స్"** నందు గాని సమర్పించగలరు.

1. అభ్యర్థి / ధార్మిక సంస్థ / భజనసంఘము పేరు :
2. మీరు ఏ జిల్లాకు చెందినవారు :
3. ఏ మండలానికి చెందినవారు :
4. ఏ గ్రామానికి చెందినవారు :
5. ఏదైనా ధార్మిక మండలిలో సభ్యులుగా ఉంటే :
   దాని పేరు, చిరునామా
6. మీతోపాటు ఎంతమంది సభ్యులున్నారు. వారి వివరాలు:
   (విడిగా యివ్వవలసినది)
7. వృత్తి వివరాలు / అనుభవం తదితరాలు :
   (పురోహితులు / అర్చకులు / ఉపాధ్యాయులు / హరికథకులు / ఉపన్యాసకులు / డాక్టర్లు / లాయర్లు / వివిధ వృత్తులకు సంబంధించినవారు / వ్యాపారులు వివిధ ధార్మిక సంస్థలవారు / గాయకులు / నృత్యవిభాగం / సహవాద్యకారులు / ఇతరములు)
8. మీరు హిందూ ధర్మవ్యాప్తికి ఈ విధంగా సేవ చేస్తున్నారు/చేయదలచుకున్నారు :
   (1) భజన (2) కోలాటం (3) బృందగానం (4) ఆధ్యాత్మిక, సామాజికసేవ
   5) ఉపన్యాసాలు, 6) శ్రీవారి సేవ ద్వారా 7) మహిళా సంఘాలు
   8) తమ వృత్తి వ్యాపారాల ద్వారా 9) దాతలుగా
   10) గురువులు, పీఠాధిపతులు, మఠాధిపతుల ద్వారా, 11) ఇతర మార్గాలద్వారా
9. హిందూ ధార్మిక కార్యాచరణ గురించి మీ సూచనలు/సలహాలు :
10. మీకు, మీ ఇంటిల్లిపాదికీ ఎస్‌విబిసి ప్రసారాలు లభ్యమౌతున్నాయా, మీ సూచనలు :
11. మిమ్మల్ని సంప్రదించాల్సిన ఫోన్ నం. / ఇ-మెయిల్ :

**శ్రీవారి సేవద్వారా, హిందూ ధార్మిక సంరక్షణ ద్వారా పరమాత్ముని అనుగ్రహాన్ని అందరికీ పంచుదాం! పరమానందాన్ని పొందుదాం!**

**సర్వేజనా సుఖినోభవంతు**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**
**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయశాఖ సౌజన్యంతో)**

# గోవిందం పరమానందం

**'భావములోన బాహ్యమునందు గోవిందా! గోవిందా! అని కొలువవో మనసా"** అన్నారు అన్నమయ్య. కలియుగంలో కేవలం హరి నామస్మరణ ద్వారానే అష్టైశ్వర్యాలు, మోక్షం, పరమానంద ప్రాప్తి సాధించవచ్చు అనే విషయం మీవంటి వారికి తెలియనిది కాదు. ఎక్కడ తన నామ సంకీర్తనం జరుగుతూ వుంటుందో ఆ ప్రదేశానికి ఆ దేవదేవుడు కదలివస్తాడని ఎందరో భక్తులు నిరూపించారు. (శ్లో॥ నాహం వసామి వైకుంఠే నయోగి హృదయే రవౌ! మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద!)

తిరుమల తిరుపతి దేవస్థానములవారు భక్తులందరూ సందర్శించలేని శ్రీవారి ఎన్నో సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన తదితర సేవలను శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా భక్తులందరికీ అందించే ప్రయత్నం గావిస్తోంది. అలిపిరిలో నిర్మించిన నమూనా దేవాలయంలో శ్రీవారి సేవలను శ్రీవారి అర్చకుల ద్వారా నిర్వహించి, చిత్రీకరించాం. అదేవిధంగా సులభతరమైన **శ్రీవారి నిత్యపూజావిధిని శ్రీవారి అర్చకులచే సంకల్పసహితంగా భక్తులకొరకు శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రసారం చేయదలచాం. ఈ సేవల వివరాలు, నిత్యపూజావిధితో కూడిన ఒక పుస్తక ప్రసాదాన్ని 'గోవిందం పరమానందం' పేరిట ఇంటింటికీ ఉచితంగా అందజేయాలని సంకల్పించాము.**

రాష్ట్రవ్యాప్తంగా అందరం కలిసి ఒక్కసారిగా ఒకేరోజు ఒకే సమయంలో శ్రీవారి సేవలను శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా చూస్తూ శ్రీ వేంకటేశ్వరుని నిత్యపూజా విధిని శ్రీవారి అర్చకులచే సంకల్ప సహితంగా ఆచరిస్తే సకల అరిష్టాలు తొలగి అందరికీ ఆనందం, శాంతి లభిస్తాయి. ఆ ప్రదేశాలు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతాయి.

ఈ మహత్తర ఆశయంతో **తిరుమల తిరుపతి దేవస్థానం 2012 జనవరి 30వ తేదీ రథసప్తమి పర్వదినాన ఉదయం 4 గంటలకు ఎస్‌విబిసి ద్వారా శ్రీవారి సుప్రభాత సేవలను తొలి ప్రసారం గావించి అనంతరం శ్రీవారి నిత్యపూజావిధిని నేర్పించటం జరుగుతుంది.** ఒక్కసారిగా ఒకే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అందరం కలిసి ఆ దేవదేవుని ఆర్తితో దర్శిద్దాం! పూజిద్దాం! భగవన్నామాన్ని జపిద్దాం!! ఒకేరోజు భగవన్నామ స్మరణతో, సంకీర్తనలతో శ్రీవారి సేవాసందర్శనంతో భూమ్యాకాశాలు ప్రతిధ్వనించేలా చేద్దాం!!

రాష్ట్రంలోని అన్ని భజనమండళ్లు, భక్తులు వారి వారి సమీప దేవాలయాల ద్వారా ఈ **"గోవిందం పరమానందం" పుస్తక ప్రసాద వితరణ** కార్యక్రమంలో పాల్గొనవచ్చు. కుల, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా భక్తులందరూ పాల్గొనవలసిన పవిత్ర కార్యక్రమమిది.

ఈ బృహత్తర ధర్మప్రచార కార్యక్రమం గురించి మీ గ్రామం / పట్టణంలోని అందరికీ తెలియపరచండి. మీ సమీప ఆలయాలు లేదా టిటిడి కల్యాణమండపంలో మీ పేరును, ఇతర వివరాలను నమోదు గావించండి. ఈ కార్యక్రమం భక్తులందరిది. మీకై మీరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమ వివరాలు మీ స్నేహితులకు, బంధువులకు చెప్పండి. వారితో కలిసి చర్చించండి. మీరు కాని మీ కుటుంబ సభ్యులు కాని, ధార్మిక సంస్థలు కాని శ్రీవారి సేవలో మరియు హిందూ ధార్మిక వ్యాప్తిలో స్వచ్ఛందంగా పాల్గొనదలచినట్లయితే వారి వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానముల వారు నమోదు గావించుకుంటారు. హిందూ ధార్మిక వ్యాప్తిలో మీ సేవలను స్వచ్ఛందంగా వినియోగించుకునే అవకాశాన్ని వివిధ రూపాల్లో టిటిడికి అందజేయాలని ఆకాంక్షిస్తున్నాం. మీ సమీప దేవాలయంలో లభించే **ధార్మిక సభ్యుల నమోదు పత్రంలో** మీ వివరాలను పొందుపరచి అక్కడే ఏర్పాటుచేసిన **'ధార్మిక బాక్స్'**లో వేయవలసిందిగా ప్రార్థన.

**"గోవిందం పరమానందం"** కార్యక్రమానికి మీ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి శ్రీవారి కృపకు పాత్రులు కండి!

**గోవిందుడు అందరివాడు!**
**ఇంటింటా శ్రీవారి సేవల సందర్శనంతో, నిత్యపూజతో అష్టైశ్వర్యాలతో కూడిన పరమానందాన్ని పొందుదాం!**

మీ

**శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, I.A.S.,**
**కార్యనిర్వహణాధికారి, తితిదే**

**శ్రీ కనుమూరి బాపిరాజు,**
**ఛైర్మన్, పాలకమండలి, తితిదే**